క్లుప్తంగా

విగ్రహం ధ్వంసంపై ఫిర్యాదు

తిరుమలగిరి : తిరుమలగిరి క్రాస్ రోడ్డులో లారీ ఢీకొని జ్యోతిరావు పూలే విగ్రహం ధ్వంసం అయిన సంఘటనపై ఆదివారం నాగారం సీఐ నాగేశ్వరరావు, ఎస్ఐ వెంకటేశ్వర్లుకు స్థానిక నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పూలే విగ్రహం ధ్వంసమైన సంఘటనపై విచారణ జరపాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూలే విగ్రహాన్ని అదే స్థలంలో పునః ప్రతిష్ఠ చేయాలని కోరారు. కార్యక్రమంలో పూలే అధ్యయన వేదిక కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, కందుకూరి సోమయ్య, కందుకూరి ప్రవీణ్, రాంప్రభు, ధీన్‌దయాళ్ పాల్గొన్నారు.

జీఓ 12ను సవరించాలి



మాట్లాడుతున్న యల్క సోమయ్య

తుంగతుర్తి : భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు జీఓ నెం.12ను సవరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతుల మల్లయ్య అధ్యక్షతన సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. జీఓ నెం.12ను తక్షణమే సవరించకుంటే ఈ నెల 15 నుంచి 22 వరకు జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, బోయిని మల్లయ్య, నార్ల రంగయ్య, మల్లెపాక సోమయ్య, వంగాల శేఖర్, షేక్.అబ్బాస్, మన్సూర్ అలీ, మల్లెపాక నగేష్, బొంకూరి జలంధర్, కరిమెల శేఖర్, గడ్డం శివ, విక్రమ్, లింగయ్య, సాగర్ పాల్గొన్నారు.

మల్లిడి రుక్కమ్మకు నివాళి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేట అర్బన్ : కోహెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా కంపెనీ సూర్యాపేట వైస్ ప్రెసిడెంట్ ఎం.రమేష్ బాబు మాతృమూర్తి మల్లిడి రుక్కమ్మ ఇటీవల మృతి చెందారు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పరామర్శించారు. రుక్కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకటరావు, తమ్మినేని వీరభద్రయ్య, నాగళ్ల శ్రీనివాసరావు, దండ్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తమ్మినేని రంగారావు, మల్లిడి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

రోగులతో ఆస్పత్రి కిటకిట



ఆస్పత్రిలో క్యూకట్టిన రోగులు

- అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 50 నుంచి 150కి పెరిగిన ఓపీ
- జ్వరాలు, దగ్గుతో ఎక్కువగా ఇబ్బంది పడుతున్న ప్రజలు

అర్వపల్లి : జ్వర పీడితులతో అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కిటకిట లాడుతోంది. గత 10 రోజులుగా పీహెచ్‌సీకి రోగుల సంఖ్య పెరిగింది. గతంలో సాధారణంగా ప్రతి రోజు పీహెచ్‌సీకి 50 మంది వరకు రోగులు వైద్యం కోసం వచ్చే వారు. ప్రస్తుతం రోగుల సంఖ్య 150 వరకు పెరిగింది. జనం ఎక్కువగా జ్వరం, దగ్గుతో ఇబ్బంది పడుతూ వైద్యం కోసం వస్తున్నారు. అలాగే పీహెచ్‌సీలోని బెడ్లన్నీ రోగులతో నిండుతున్నాయి. మండలంతో పాటు శాలిగౌరారం, నాగారం మండలాల నుంచి కూడా రోగులు వైద్యం కోసం వస్తున్నారు. డాక్టర్‌తో పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ రోగులకు వైద్యం అందిస్తున్నారు. ఆసుపత్రిలో కనీస వసతులు కొరవడినప్పటికి వైద్య సేవల విషయంలో ఇబ్బంది పడకుండా వైద్యం చేస్తున్నారు.

పరిశుభ్రత పాటించాలి



ప్రజలు తప్పనిసరిగా పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. ఇళ్లతో పాటు ఆవరణలో నీళ్ల నిలువ ఉండకుండా చూసుకోవాలి. బయట ఆహారం తీసుకోవద్దు. మంగళ, శుక్రవారాలు పొడిదినంగా పాటించాలి. వేడి ఆహారం తినాలి.

– డాక్టర్ నగేష్‌నాయక్, వైద్యాధికారి

నత్తనడకన ఇళ్ల పనులు

- ఉయ్యాలవాడలో 110 ఇళ్లు మంజూరు కాగా 76 మాత్రమే ప్రారంభం
- పనులు త్వరగా పూర్తిచేయాలని సూచిస్తున్న అధికారులు

అర్వపల్లి : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. జాజిరెడ్డిగూడెం మండలం ఉయ్యాలవాడను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని మొట్టమొదట ఈ గ్రామంలో 110 ఇళ్లను మంజూరు చేశారు. అయితే మేలో పనులు ప్రారంభం కాగా ఇప్పటి వరకు 76 ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. 34 ఇళ్ల నిర్మాణం ఇంతవరకు మొదలు కాలేదు. కాగా పనులు జరుగుతున్న వాటిలో 15 ఇళ్లకు స్లాబ్‌లు పడ్డాయి. 32 ఇళ్లు స్లాబ్ లెవెల్ వరకు వచ్చాయి. మిగిలిన ఇళ్లు వివిధ దశలలో ఉన్నాయి. ఈ ఇళ్లకు రెవెన్యూ అధికారులు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ 5లక్షలు చెల్లిస్తుంది. ముఖ్యంగా ఇల్లు ప్రారంభంలో రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు ఖర్చు వస్తుండటం ఆ డబ్బు లేకపోవడం కూడా ఇళ్ల నిర్మాణంలో జాప్యానికి కారణం అవుతోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయడానికై లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని ఎంపీడీఓ టి.గోపి తెలిపారు.



ఉయ్యాలవాడలో ఇళ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక పంపిణీపై వివరాలు సేకరిస్తున్న తహసీల్దార్(ఫైల్)

యూరియా సరఫరాలో విఫలం

నాగారం : రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యుడు జాజుల సామేల్ అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం రైతులు రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ముందస్తుగా యూరియాను అంచనా వేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని తెలిపారు. ఆయనతో పాటు ఏఐకేఎంఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

యూరియా కోసం వచ్చిపోయిన రైతులు

అర్వపల్లి : రైతులు ఆదివారం అర్వపల్లిలోని పీఏసీఎస్‌కు యూరియా కోసం పెద్ద సంఖ్యలో వచ్చారు. కానీ కార్యాలయం మూసి ఉండటంతో వెనుదిరిగి పోయారు. సోమవారం నుంచి యూరియా ఇవ్వబడునని అధికారులు ముందస్తుగా పీఏసీఎస్ ఎదుట కాగితాన్ని రాసి అతికించారు. గ్రామాల నుంచి వచ్చిన రైతులు పీఏసీఎస్ ఎదుట రాసిన కాగితాన్ని చూసి వెళ్లిపోయారు.

పోరాట యోధుల వారసత్వం కొనసాగిస్తాం



అర్వపల్లి : అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న మల్లు నాగార్జున్‌రెడ్డి



తిరుమలగిరి : తొండ గ్రామంలో అమరవీరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల వారసత్వాన్ని కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా అర్వపల్లిలో ఆదివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్మారక స్థూపానికి నివాళులర్పించారు. నిజాం నవాబ్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భూమి, భుక్తి, వెట్టిచాకిరీ నుంచి విముక్తి కోసం చారిత్రాత్మకమైన పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ వైఖరిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు యాకలక్ష్మి, మట్టిపల్లి సైదులు, బుర్ర శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, మండల కమిటీ సభ్యులు శిగ వెంకన్న, అవిలయ్య, సైదయ్య, అబ్బులు, వినయ్, కొప్పోజు సరోజ, యాదగిరి, కుమార్, వెంకటేశ్వర్లు, సైదులు, సాయిరెడ్డి, విజయ్, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల పరిధిలోని తొండ గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను నిర్వహించారు . ఈ సందర్భంగా అమరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లంల యాదగిరి మాట్లాడారు. పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు సీపీఐ రాష్ట్ర సమితి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు తెలంగాణ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎస్‌డీ ఫయాజ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తీపిరాల శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఇక్బాల్, మనోజ్ కుమార్, సత్తయ్య, బోండ్ల వెంకన్న, కనుక అశోక్, శ్రీరాములు, ఎండీ మునిసా, రామస్వామి, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ల ఆవిష్కరణ

అర్వపల్లి : హైదరాబాద్‌లోని నార్సింగ్‌లో ఈ నెల 19, 20, 21 తేదీలలో జరిగే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో విజయవంతానికై ఆదివారం ఫొటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ ఈట సైదులుతో పోస్టర్లను ఆవిష్కరణ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎక్స్‌పోకు ఫొటోగ్రాఫర్లు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరి యాదగిరి, జిల్లా కోశాధికారి కూకుట్ల లాలు, మండల అధ్యక్షుడు శిగ జాని, లూనావత్ రవి, గొలుసుల జానయ్య, శిగ శ్రీకాంత్, ఎల్లప్ప, బాలరాజు, పొన్నం వేణు, శోభన్, మహేష్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఈ నెల 19, 20, 21న హైదరాబాద్‌లో జరిగే ఫొటో టెక్ ట్రేడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన పోస్టర్లను ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఫొటోగ్రాఫర్లు ఆదివారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరి యాదగిరి, లాలు, సుధీర్, రమేష్, సన్నీ, భాస్కర్, పరుశరాములు, అర్జున్, కిష్టునాయక్, గంగాధర్, యాదగిరి, అశోక్, వెంకట్, శ్యామ్, శ్రీను, రామేష్, శ్రీను, కుషిల్, రమేష్, హరీష్, జియా, రాజు పాల్గొన్నారు.



అర్వపల్లి పోలీస్‌స్టేషన్‌లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ సైదులు, పోలీసులు, ఫొటోగ్రాఫర్లు

వైద్యశిబిరాలకు దాతల సహకారం అభినందనీయం

నూతనకల్ : గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్యశిబిరాలకు దాతలు సహకరించడం అభినందనీయమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బందు కృష్ణయ్య అన్నారు. ఆదివారం మద్దిరాల మండలం పోలుమళ్ల గ్రామానికి చెందిన కర్నాటి వెంకటేశ్వర్లు ఆర్థిక సహకారంతో మండల కేంద్రంలోని సమత పారామెడికల్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ గుండె సంబంధిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కటకం అనిల్‌కుమార్, బండపల్లి లక్ష్మారెడ్డి, సాదు రామకృష్ణారెడ్డి, బయ్యా రవీందర్, ఏలేటి నారాయణరెడ్డి, షేక్ నాగుల్‌మీరా, సాబాది వెంకట్‌రెడ్డి, దీకొండ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవాలు

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో గల లింగమంతుల స్వామి ఆలయంలో గత ఏడాది ప్రతిష్ఠించిన మల్లన్న దేవుడు, కేతమ్మ, మేడలమ్మ, గంగాదేవి, చౌడమ్మ, ఎలమంచమ్మ విగ్రహాలకు ఆదివారం ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చివ్వెంల : మోతె మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి పోదిల రవీందర్ తల్లి అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామ శివారులోని పీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సంతాప కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘం నాయకులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

పెన్‌పహాడ్ : బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సత్యగార్డెన్స్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామ స్థాయిలో కమిటీల నిర్మాణాలకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, అనంతుల శ్రీనివాస్‌గౌడ్, బాషా తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు



గ్రీన్ క్లబ్ తొమ్మిదవ వార్షికోత్సవంలో పాల్గొన్న సభ్యులు

సూర్యాపేట : గ్రీన్ క్లబ్ ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆ ట్రస్టు అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ పేర్కొన్నారు. ఆదివారం జమ్మిగడ్డలోని శివ సాయి పిరమిడ్ కేంద్రంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ తొమ్మిదవ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రీన్‌క్లబ్ ట్రస్టు ద్వారా ఎన్నో ఏళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మొక్కలు నాటడం – సంరక్షించడం, భూ, జల, వాయు కాలుష్యం నివారించడం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు వాడకుండా ప్రజల్లో చైతన్యం కల్పించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గ్రీన్ క్లబ్ ట్రస్ట్ గౌరవ సలహాదారుడు శశిధర్ మాట్లాడుతూ దేశ విదేశాల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గ్రీన్ క్లబ్ ట్రస్టు ఉపాధ్యక్షురాలు మారం పవిత్రను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌క్లబ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, సుధాకర్ పీవీసీ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్, బొలిశెట్టి మధు, మిర్యాల వెంకటేశ్వర్లు, సోమా హేమమాలిని, బందు శ్రీధర్, అనంతర సువర్ణ, తిక్కుళ్ల సాయి రెడ్డి, ముప్పారపు నాగేశ్వరరావు, డీఏస్వీ శర్మ, జాయింట్ కలెక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

దేవాలయ భూములను పరిరక్షించాలి

- బీజేపీ నాయకురాలు మాధవీలత



ఉండ్రుగొండ ఆలయాన్ని సందర్శించి మాట్లాడుతున్న కొంపెల్ల మాధవీలత

చివ్వెంల : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయ భూములను ప్రభుత్వం పరిరక్షించాలని బీజేపీ నాయకురాలు కొంపెల్ల మాధవీలత అన్నారు. ఆదివారం చివ్వెంల మండలం దురాజ్‌పల్లి లింగమంతులస్వామి ఆలయ సమీపంలో విప్రహిత బ్రాహ్మణ సదనంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ధర్మపరిరక్షణ చర్చా వేదికలో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఉండ్రుగొండ గ్రామ శివారులోని గిరిదుర్గంలో వెలిసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ధర్మపరిరక్షణ చర్చా వేదికలో తెలంగాణ హిందూ, ధార్మిక డిక్లరేషన్ ఆమోదించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా గోరక్షణ జాతీయ చట్టంతో పాటు రాష్ట్ర ప్రోత్సాహిత మోడల్ గోశాలలు ఏర్పాటు చేయాలని, భారతీయ సంస్కృతి సమ్మత సెలవు దినంగా శుక్రవారంను పాఠశాలలో అమలు చేయాలని, ఆత్మరక్షణ శిక్షణ, భగవద్గీత, యోగా, వేద గణితం పాఠ్యాంశాలలో చేర్చాలని, ఆలయ పరిపాలనను ప్రభుత్వం నుంచి విముక్తి చేసి, స్వతంత్రంగా సనాతన ధర్మ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయ భూములను సర్వే చేసి, అక్రమణలను తొలగించాలని కోరారు. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి ఆలయ భూముల వివాదాలు పరిష్కారించాలన్నారు. ఆలయాల్లో సిబ్బంది నియామకాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ వానర సేనా జాతీయ అధ్యక్షుడు నామ్ రాంరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రవిచంద్ర, విప్రహిత బ్రాహ్మణ గాయత్రి పీఠాధిపతి కాతేంద్ర స్వామిజీ, గిరీష్ ధారమోని, కేశవరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్‌మోటారు అపహరణ

నూతనకల్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామ శివారులో ఎస్సారెస్పీ కాల్వకు ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్‌ను శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. గ్రామానికి చెందిన రైతు ఉప్పుల శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలుగా కాల్వ నీటిపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నాడు. ఇటీవల ఎస్సారెస్పీ కాల్వలకు ప్రభుత్వం నీటిని విడుదల చేయడంతో మోటార్‌ను అమర్చి పంట పొలానికి నీటిని అందిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం మోటార్‌ను ఆన్ చేయడానికి వెళ్లగా కనపడకపోవడంతో అపహరణకు గురైనట్లు గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతు తెలిపారు.

సెమినార్‌ను జయప్రదం చేయాలి

తిరుమలగిరి : తెలంగాణ సాయుధ పోరాటం–వాస్తవాలు– వక్రీకరణలు అనే అంశంపై సెప్టెంబర్ 17వ తేదీన జరిగే సెమినార్‌ను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. ఆదివారం తిరుమలగిరిలో సెమినార్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 17న సూర్యాపేటలో జరిగే సెమినార్‌కు సీపీఎం మాజీ పార్లమెంట్ సభ్యురాలు బృందాకారత్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, కడెం లింగయ్య, చేను శ్రీనివాస్, పి.నగేష్, మల్లయ్య, సోమన్న పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

తిరుమలగిరి : తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ తెలిపారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

పూర్వ విద్యార్థుల తోడ్పాటు

తిరుమలగిరి : తిరుమలగిరిలోని పాఠశాలకు పూర్వ విద్యార్థులు తమకు తోచినంత సహాయం చేస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వాటర్ ప్లాంట్, మైక్‌సెట్‌లను బహూకరించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1969–70 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులలో సంకెపల్లి నర్సింహారెడ్డి వాటర్ ప్లాంట్‌ను, కోడూరు సరళాదేవి మైక్‌సెట్‌ను పాఠశాలకు అందజేశారు.



తిరుమలగిరి పాఠశాలలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సంకెపల్లి నర్సింహారెడ్డి దంపతులు

మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

సూర్యాపేట : జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండీ అంజద్ అలీ, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు, రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, సూర్యాపేట మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. సూర్యాపేట జనరల్ ఆస్పత్రిలో రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అన్ని వార్డుల్లో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ఆత్మకూర్ (ఎస్) : మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం నెమ్మికల్‌లోని దండు మైసమ్మ ఆలయ సన్నిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కేక్ కట్ చేశారు. అలాగే దండు మైసమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తంగెళ్ల లక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పచ్చిపాల వెంకన్న, గోపగాని వెంకన్న, గోగుల పద్మ, మండల నాయకులు ముస్కు రాంచంద్రారెడ్డి, పాండునాయక్, శిగ శ్రీను, మూల ఎల్లయ్య, బుడుగె లింగయ్య, జమండ్ల సత్యనారాయణ రెడ్డి, గంపల శాంతయ్య, కోన అయోధ్య, ఫాయాజ్, గంగిరెడ్డి, కృష్ణ నాయక్, భిక్షం నాయక్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగెల్లి అరుణ్ కుమార్ అధ్యక్షతన రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌రావు, గోవర్ధన్, మద్ది కృష్ణమూర్తి, నరేష్, రాంబాబు, జోహార్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మాజీ జెడ్పీటీసీ పిన్నాని కోటేశ్వర్‌రావు, అనిరెడ్డి వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అడ్డి కేశవులు, భూక్య సందీప్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలో మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యయాదవ్, జాజుల వీరయ్య, నాతి వీరమల్లుగౌడ్, బయ్యం వెంకన్న, మంగదుడ్ల దశరథ, పంది శ్రీను, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

మద్దిరాల : కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాగెల్లి అరుణ్‌కుమార్, ముక్కాల అవిలమల్లు యాదవ్, బొబ్బిలి వెంకన్న, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మార్త కృష్ణమూర్తి, తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, బానోతు శ్రీనివాస్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్‌యాదవ్, భూరెడ్డి సంజీవరెడ్డి, చురుకంటి చంద్రారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, మేడిపల్లి అశోక్, ఇమ్మారెడ్డి మహేష్‌రెడ్డి, సానబోయిన శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలో ఆదివారం మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, గిరిబాబు, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములపల్లి వాసుదేవరావు, ఎలిమినేటి రమేష్, వెన్న మధుకర్ రెడ్డి, నంద్యాల సోమిరెడ్డి, గోగుల ఈదయ్య, యల్కపల్లి వెంకన్న పాల్గొన్నారు.

సూర్యక్షేత్రంలో సౌరహోమం, పూజలు



సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయాసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. అనంతరం యజ్ఞశాలలో మహాసౌరహోమాన్ని నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో కాకులారపు రజిత, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వర్ రావు, సత్యనారాయణ, ఇంద్రారెడ్డి, బెలిదె లక్ష్మయ్య, గిరి, బాలమురళీకృష్ణ పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న రాచకొండ ప్రభాకర్

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహం ఏ2లో విద్యార్థులకు ఆదివారం ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్, పొగాకు ఉత్పత్తులు, మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి ముత్యాల రావు మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని, చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

అర్వపల్లి : భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన నిధులతో కొమ్మాల నుంచి బొల్లంపల్లి క్రాస్ రోడ్డు వరకు చేపట్టే ఫార్మేషన్ రోడ్డు పనులను ఆదివారం డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచారి ప్రారంభించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, భాసపోలు శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు కుంటిగొర్ల శ్రీనివాస్, శ్రీను, గుట్టయ్య, కృష్ణ, సాయి, మహేష్, జలేంధర్, చంద్రమోహన్, లింగయ్య, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.